
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
మంగళవారం 22 ఏప్రిల్ 2025



వంద శాతం వ్యాక్సినేషన్ అందించడమే లక్ష్యం

గర్మిళ్ల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : వ్యాక్సిన్‌లు తప్పిపోయిన పిల్లలు, గర్భిణులకు వందశాతం వ్యాక్సినేషన్ అందించడమే వైద్యశాఖ లక్ష్యమని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ పేర్కొన్నారు. సోమవారం సంజీవయ్య కాలనీలో చేపట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతల్లో తప్పిపోయిన పిల్లలకు, గర్భిణులకు వ్యాక్సినేషన్ చేస్తున్నామన్నారు. ఈ నెల 21 నుంచి 26 వరకు, మే లో 21 నుంచి 26 వరకు, జూన్ నెలో 23 నుంచి 30వరకు వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 136వ్యాక్సినేషన్ శిబిరాల ద్వారా 240 మంది పిల్లలకు, 41మంది గర్భిణులకు టీకాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి, టీకాల అధికారి అనిత, డాక్టర్‌లు శివ ప్రతాప్, వెంకటేశ్వర్, అధికారులు నాందేవ్, అల్లాడి శ్రీనివాస్, జగదీష్, లక్ష్మణస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దెబ్బతింటున్న పర్యావరణ సమతుల్యత

- అంతరించిపోతున్న అడవులు, గుట్టలు....
- వాతావరణంలో పెను మార్పులు.. 7
- నేడు ధరిత్రి దినోత్సవం...

నాడు సాధారణ కాన్పులకు నిలయం... నేడు వైద్యులు కరువు

- రూ. లక్షలు విలువచేసే మందులు వృథా 6



అంచలంచెలుగా ఎదుగుతూ..

- కార్పొరేషన్‌గా మంచిర్యాల
- తొలిసారిగా 1956లో బల్దియాగా ఏర్పాటు
- వ్యాపారానికి కేంద్ర బిందువైన నగరం
- అందుబాటులో ప్రధాన రైలు మార్గం
- జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ తరువాత వేగంగా అభివృద్ధి


మంచిర్యాల రైల్వే స్టేషన్

మంచిర్యాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): తొలుత మున్సిపాలిటీగా..ఆ తరువాత జిల్లాగా.. ఇప్పుడు కార్పొరేషన్‌గా మంచిర్యాల పట్టణ దినాదినాభివృద్ధి చెందుతూ వస్తోంది. జిల్లా ఇటు వాణిజ్య పరంగా అటు అక్షరాస్యతలోనూ పేరు ప్రఖ్యాతలు గడిస్తోంది.

మున్సిపాలిటీగా ఏర్పడ్డ 69 ఏళ్ల తరువాత నగర పాలక సంస్థగా అవతరించింది. 1956లో మున్సిపాలిటీగా అవతరించిన మంచిర్యాలను అంతకు ముందు గర్మిళ్లగా పిలిచేవారు. గోదావరి నది ఉత్తరం వైపు ఒడ్డున కేంద్రీకృతమై ఉన్న మంచిర్యాల నగరం నివాస యోగ్యానికి అత్యంత అనువైన ప్రాంతం. 35 కిలోమీటర్ల వైశాల్యంతో ఉన్న మంచిర్యాల నగరపాలక సంస్థలో దాదాపు 2 లక్షల 87వేల పై చిలుకు జనాభా ఉంది. పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో భాగమైన మంచిర్యాల ప్రాంతం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత 2016లో ప్రత్యేక జిల్లాగా అవతరించింది. అప్పటి నుంచి పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. మంచిర్యాల నగరపాలక సంస్థలో నస్పూర్ మున్సిపాలిటీతోపాటు హాజీపూర్ మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, ముల్కల్ల, గుడిపేట, నర్సింగాపూర్, నంనూరు, చందనాపూర్ గ్రామాలను విలీనం చేస్తూ నగర పాలక సంస్థగా ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రం రాజకీయాలకు పెట్టింది పేరు. ప్రస్తుత ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, గడ్డం అర విందరెడ్డి, దివంగత గోనె హన్మంతరావు, మాజీ ఎంపీ గడ్డం నర్సింహారెడ్డి ఇక్కడి వారే కావడం రాజకీయాలకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తాయి. అప్పటి లక్షెట్టిపేట అసెంబ్లీ నియోజక వర్గంలోనూ మంచిర్యాల పట్టణం నుంచే ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహించడం గమనార్హం. మంచిర్యాల చుట్టు పక్కల బొగ్గు బావులు, సిరామిక్ ఇండస్ట్రీలు, విద్యుత్ పరిశ్రమలు, సున్నపురాయి గనులు ఉండటంతో పారిశ్రామికంగా సైతం అభివృద్ధి దశలో పయనిస్తోంది.

అక్షరాస్యతలోనూ మేటి...

పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలోనే మంచిర్యాల పట్టణానికి ఎడ్యుకేషన్ హబ్‌గా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. ముఖ్యంగా తూర్పు ప్రాంతం (ప్రస్తుత మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలు) లోనే కేజీ టూ పీజీ విద్య లభించే ఏకైక ప్రాంతం మంచిర్యాల నగరం. స్థానికంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు అధికంగా ఉండటంతో జిల్లాతోపాటు పొరుగు జిల్లా ఆసిఫాబాద్ నుంచి సైతం అధిక సంఖ్యలో విద్యార్థులు ఇక్కడికి వచ్చి విద్యను అభ్యసిస్తుంటారు. అక్షరాస్యతలో జాతీయస్థాయి సగటు రేటు కంటే అధనంగా నమోదు కావడం గొప్పవిషయం. 2011 జనాభా లెక్కల ఆధారంగా జాతీయ అక్షరాస్యతా రేటు 64.35శాతంగా ఉంది. ప్రస్తుతం 77శాతం వరకు అక్షరాస్యతా ఉంటుందని అంచనా.

ప్రధాన రైలు మార్గంతో వాణిజ్య కేంద్రంగా....

మంచిర్యాల నగరంలో ప్రధాన దక్షిణ మధ్య రైల్వే మార్గం ఉండటంతో వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందింది. న్యూఢిల్లీ-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గం ఉండటంతో నిత్యం ఈ ప్రాంతం గుండా పదుల సంఖ్యలో ప్యాసింజర్ రైళ్లు ప్రయాణిస్తుంటాయి. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు రాకపోకలు సాగిస్తుండటంతో వాణిజ్యపరంగానూ పేరు ప్రఖ్యాతులు గడించింది. మంచిర్యాల నగరానికి జిల్లా ప్రజలతోపాటు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, మంథని, తదితర ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది వ్యాపారం, మిగతా 7లో

జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి

కీర్తి రాజవీరు, జిల్లా క్రీడా శాఖ అధికారి


ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : జిల్లాలో మిని స్టేడియం పరిస్థితి ఏమిటి?

అధికారి : మంచిర్యాలలో మెయిన్ స్టేడియం కోసం కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సాయికుంటలో 10ఎకరాల భూమిని కేటాయించి ఆ భూమిని స్పోర్ట్స్ అథారిటీ వారికి అప్పగించాము. నిధులు ప్రాసెస్‌లో ఉన్నాయి. బెల్లంపల్లి నియోజకవర్గంలో చిన్న బూద గ్రామంలో ఐదు ఎకరాల స్థలాన్ని మిని స్టేడియం కోసం కేటాయించాము. స్టేడియం పంచాయతీరాజ్‌శాఖ టెండర్లు పిలవడంలో పెండింగ్‌లో ఉంది. చెన్నూరులో మిని స్టేడియం ఏర్పాటు చేశాం. ఇంకా 10శాతం పనులు ఉండడంవల్ల పూర్తిగా ఆధీనంలోకి తీసుకోలేదు.

ఆంధ్రజ్యోతి : జిల్లా క్రీడలకు వేదికగా మారిందా?

అధికారి : జిల్లాలో గత సంవత్సరం నుంచి వాలీబాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ తదితర రాష్ట్ర స్థాయి పోటీలను విజయ వంతంగా నిర్వహించాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో నాణ్యమైన కోచ్‌లు ఉన్నారా?

అధికారి : జిల్లాలో రానున్న రోజుల్లో స్టేడియంలు అందుబాటు లోకి రానున్నాయి. ఇందులో అథ్లెటిక్స్, బాక్సింగ్, ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ తదితర క్రీడల వారీగా నాణ్యమైన కోచ్‌లకు రిపోర్టును రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి పంపించాము.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో నిధుల కొరత ఏమైనా ఉందా?

అధికారి : జిల్లాలో క్రీడలకు సంబంధించిన పోటీలకు, సమ్మర్ క్యాంపులకు రాష్ట్రస్థాయి నుంచి నిధులు వస్తాయి. ఇవి జిల్లా డీఎస్‌ఏ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

ఆంధ్రజ్యోతి : ఖేలో ఇండియా సెంటర్ ఎంత వరకు వచ్చింది?

అధికారి : జిల్లాలో ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్ అప్రూవల్ అయ్యింది. ఇది బాక్సింగ్ క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడనుంది.

ఆంధ్రజ్యోతి : గత సంవత్సరం సీఎం కప్‌లో జిల్లా ప్రతిభ ఎలా ఉంది?

అధికారి : జీపీ లెవెల్ నుంచి జిల్లాస్థాయి సీఎం కప్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించాం. రాష్ట్రస్థాయిలో బాక్సింగ్, తైక్వాండో, ఫుట్‌బాల్ తదితర గేముల్లో క్రీడాకారులు జిల్లాకు పతకాలు తీసుకువచ్చారు.

-మంచిర్యాల కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి) :

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు


దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తు లు స్వీకరించారు. ఈ సందర్భంగా భీమిని, హాజీపూర్, బెల్లంపల్లి, కాసిపేట, జన్నారం, మందమర్రి ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్ర మంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

బీఐఎస్ కేర్ యాప్ కరపత్రాలు విడుదల

సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం బీఐఎస్ కేర్ యాప్ కరపత్రాలను కలెక్టర్ కుమార్‌దీపక్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వశాఖలు మార్కెట్‌లోని ఉత్పత్తులు, బీఐఎస్ ప్రమానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు కేర్‌యాప్ ఉపయోగపడుతుందని, ప్లేస్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, బీఐఎస్ జిల్లా ప్రతినిధి రాళ్లబండి రాజన్న, అధికారులు పాల్గొన్నారు.

పోడు రైతుల సమస్యలను పరిష్కరించండి


ఫారెస్టు డివిజనల్ ఆఫీసర్‌కు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూరు, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు ఫారెస్టు డివిజనల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ కోటపల్లి మండలంలోని బొప్పారం, ఎసన్‌వాయి, ఎడగట్ల, పిన్నారం పంచాయతీల పరిధిలో సుమారు 200ఎకరాల భూమిని గత 40 సంవత్సరాలుగా నిరుపేద రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. వీరిని అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పోడు రైతులను ఇబ్బం దులకు గురి చేస్తే ఎఫ్‌డీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం సంచాల కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంచార జాతుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వైద్య భాస్కర్, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో బీసీలు 506శాతం ఉంటే ఇందులో దాదాపు 10శాతం సంచార జాతుల వారు ఉన్నారన్నారు. వీరి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందరంగా తయారైందన్నారు. రాష్ట్రంలో దాదాపు 50కి పైగా సంచార కులాలు ఎలాంటి అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు నోచుకో వడం లేదన్నారు. అన్ని రంగాల్లో అట్టడుగున ఉన్న సంచార జాతులకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 5వేల కోట్లు కేటాయించాలని, సంచార జాతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు భీమ్‌సేన్, రాములు, రమేష్ పాల్గొన్నారు.

కొత్త చట్టంతో భూ సమస్యల పరిష్కారం

- సీతారాంపల్లి సదస్సులో కలెక్టర్ కుమార్ దీపక్


సీతారాంపల్లిలో రైతులకు కొత్త చట్టం గురించి వివరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. నస్పూర్ పట్టణం సీతారాంపల్లి రైతు వేదిక వద్ద సోమవారం సాయంత్రం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా కలెక్టర్ మాట్లాడారు. చట్టంలో హక్కులు, రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వేచేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనా మ దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 30వ తేది వర కు అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. జూన్ 2వ తేది వరకు సమస్యలను పరిష్కరించడం, మిగిలిన మండలాల్లో ఆగస్టు 15వ తేదిలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంలో పొందుపర్చిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తిస్థాయిలో అమలు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటమన్నాని కలెక్టర్ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ రావులు కొత్త చట్టంలో పొందుపర్చిన వివరాల గురించి రైతులకు వివరిం చారు. ఈ సదస్సులో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటి తహసిల్దార్ హరిత, ఆర్ఐ చందర్, వ్యవసాయశాఖ ఏడి అనిత, నాయకులు సుర్మిళ్ల వేణు, దర్ని మధుకర్, సింగల్ విండో డైరెక్టర్లు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్



- 60 ఏళ్లు దాటిన రైతులకు పింఛన్
- 18 నుంచి 40 ఏళ్ల వారు అర్హులు
- రూ. 55 నుంచి ప్రీమియం

దండేపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన పథకం రైతులకు వరంగా మారుతోంది. రైతులు వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం చేయకున్నా వారికి ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పీఎం కిసాన్ మాన్‌దన్ యోజన పథకాన్ని తీసుక వచ్చింది. వృద్ధాప్యంలోకి వచ్చాక సాధారణంగా చాలామందికి ఎలాంటి ఆదాయవనరులు ఉండవు. ఈనేపథ్యంలో వయస్సు పైబడిన చిన్న, సన్నకారు రైతులకు అండగా ఉండేందుకు కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద 60ఏళ్లు నిండాక రైతులకు ప్రతినెల 3వేల రూపాయల చొప్పున పింఛన్ జీవితకాలం అందుతుంది. 18 నుంచి 40ఏళ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు ఈ పథకంలో చేరేందుకు అర్హులు. భూరి కార్డుల్లో తమపేరు ఉండి, రెండుహెక్టార్ల వరకుసాగు చేసేందుకు వీలుగా భూమి ఉన్నవారు ఈ పథకం కింద పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఎప్పుడు నమోదు చేసుకున్నా పెన్షన్ 60 ఏళ్లు దాటాకే వస్తుంది. నేషనల్ పెన్షన్ స్కీం,ఈఎస్‌ఐ స్కీం, ఈపీఎఫ్‌వో పరిధిలో ఉన్నవారు, ఏదైనా ఇతర చట్టబద్ధ సామాజిక భద్రతా పథకాల పరిధిలో ఉన్న వారు, ఉన్నత ఆర్థికస్థితి కలిగినవారు, టాక్స్ పేయర్లు ఈ పథకానికి అనర్హులు. ఈ పెన్షన్ అందే వరకు రైతులు కొంత ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పథకంలో చేరేవారి వయస్సును బట్టి ప్రీమియం ఉంటుంది. రైతు చెల్లించినంతే ప్రభుత్వం కూడా బీమా కంపెనీకి నగదును జమ చేస్తుంది.

ప్రీమియం వివరాలు..

18 నుంచి 40 సంవత్సరాల వయస్సులోపు రైతులు ఈ పదకానికి అర్హులు.ప్రతి నెల 55 రూపాయల నుంచి 200 రూపాయల వరకు ప్రీమియంను బ్యాంక్‌ఖాతా నుంచి చెల్లించాల్సి ఉంటుంది. రైతుచెల్లించిన ప్రీమియం మొత్తానికి కేంద్ర ప్రభుత్వం సమానంగా చెల్లిస్తుంది. రైతు 55 రూపాయలు జమచేస్తే ప్రతినెల 110 రూపాయలు జమఅవుతుంది. 20ఏళ్ల వయస్సు గల రైతులు రూ.61 ప్రీమియం, 25 ఏళ్ల వారికి 80, 30 ఏళ్లకు 105, 35 ఏళ్లకు 150, 40ఏళ్ల వయస్సు వారికి ప్రీమియం రూ. 200 ఉంటుంది. రైతుమరణిస్తే భార్య ఈ పథకాన్ని కొనసాగించవచ్చు. 60ఏళ్ల తరువాత రైతు మరణిస్తే భార్యకు రూ.1500 పెన్షన్‌వస్తుంది. రైతు ఫొటో, నివాస ధృవీకరణపత్రం, ఆధార్, వయస్సు నిర్ధారణ, సాగుభూమి, ఆదాయం వంటి వివరాలను, పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకంలో చేరాలంటె కామన్ సర్వీస్ సెంటర్లలో రైతులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తు చేసుకోవడం ఇలా..

- పీఎం కిసాన్ లబ్ధిదారులు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సి)లో పీఎం కిసాన్ కెఎంవై పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- రైతు మొదట తన ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి.
- పీఎం కిసాన్ పథకానికి నమోదైన బ్యాంక్ ఖాతా నుంచి ప్రీమియం డబ్బులను చెల్లించాలి. ప్రతి నెల ఆటోమెటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి పథకానికి జమ అవుతాయి.
- నామినీ వివరాలను నమోదు చేయాలి.
- మాన్‌ధన్ దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని రైతు సంతకం చేసి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి.
- వెంటనే మీకు పీఎం కిసాన్ మాన్‌ధన్ పింఛన్‌కార్డు జనరేట్ అవుతుంది. కార్డును డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ప్రతినెల బ్యాంక్ ఖాతా నుంచి ప్రీమియం డబ్బులు పీఎం.కెఎంవై పథకానికి ఆటోమేటిక్‌గా జమ అవుతాయి.
- పీఎం కిసాన్ లబ్ధిదారులు కానట్లయితే సీఎస్‌సిలో మానువల్‌గా దరఖాస్తు చేసుకొని పింఛన్ కార్డును డౌన్‌లోడ్ చేసకోవచ్చు.
- ప్రీమియం డబ్బును నగదు రూపంలో చెల్లించాలి. ఆ తరువాత బ్యాంక్ ఖాతాను జత చేసుకోవాలి.

వేతనాలు పెంచాలని కాంట్రాక్టు కార్మికుల వినతి

మంచిర్యాలక్రైం, ఏప్రిల్21 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల నగర పాలకసంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కార్మిక సంఘం నాయకులు సోమవారం కమిషనర్ శివాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన జీతాల ప్రకారం వేతనాలు అందించాలని ప్రతినెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని వేసవికాలంలో 12గంటల పనిదినాన్ని అమలు చేయాలని, ప్రతి ఒక్క కార్మికుడికి కార్పొరేషన్ ఐడీకార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోవర్ల ఆశయ్య, నాయకులు సాగర్, ఆవునూరి లింగయ్య, ఆవుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- డీపీవో వెంకటేశ్వర్‌రావు


కోనూరులో నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వర్‌రావు

కాసిపేట, ఏప్రిల్21 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడంలో పంచాయతీ కార్యదర్శులది క్రియాశీలకమైన పాత్ర ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం కాసిపేట మండలంలోని చిన్నధర్మారం, కోనూరు, మద్దిమాడ గ్రామపంచాయతీల్లో ఆ కస్మికంగా పర్యటించి పనులను పర్యవేక్షించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి మంగళవారం, శనివారం చెత్త సేకరించి తడి చెత్త, పొడిచెత్త వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్లకు చేర్చాలని సూచించారు. దీని నుంచి వర్మికంపోస్టు తయారుచేసి రైతులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండుతున్న ఎండల నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటి పోయి గ్రామాల్లో తాగునీ టికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. కాబట్టి స్థానికంగా ఉండే కార్యదర్శులు నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అనంతరం నర్సరీలను పరిశీలించి వచ్చే జూన్ నాటికి నర్సరీలోని మొక్కలు హరితహారానికి అందుబాటులోకి తేవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పంచాయతీలోని రికార్డులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో సప్తర్ అలీ, పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

అడవిలో నిప్పు పెట్టకుండా చర్యలు..

● మజారొద్దీన్, ఎఫ్ఆర్వో



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : అటవీ ప్రాంతంలో చెలరేగే మంటలు ఆర్పేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా?

ఎఫ్ఆర్వో : అటవీ ప్రాంత ప్రజలకు గత జనవరి నెల నుంచి అటవీకి నిప్పుపెట్టడం వల్ల కలిగే అనార్థనాలను తెలియజేస్తున్నాం. అడవిలో నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : కలప అక్రమ రవాణా నిరోధానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎఫ్ఆర్వో : కలప అక్రమ రవాణా నిరోధానికి రాత్రి, పగలు అటవీ ప్రాంతంలో అటవీ సిబ్బంది, బీట్ అధికారులు ప్రతీ రోజు అయిదు నుంచి పది కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నాం.

ఆంధ్రజ్యోతి : వేసవిలో అటవీ జంతువులకు తాగునీరుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎఫ్ఆర్వో : వేసవిలో అటవీ జంతువుల దాహర్తిని తీర్చడానికి వాగులు, ఒర్రెలలో ఉన్న చెలిమెలను పూడిక తీయించాం. అలాగే కుమరం భీం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో జంతువులకు తాగునీరు కల్పిస్తున్నాం. కొన్ని చోట్ల సాసర్‌పిట్‌లను ఏర్పాటు చేశాం.

- కెరమెరి, ఆంధ్రజ్యోతి

మహిళను మోసం వ్యక్తి అరెస్టు

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేటకు చెందిన పొన్నం విజయ్ ఇన్‌స్టాగ్రాములో పరిచయమైన మహిళను పెళ్లి చేసుకుంటానని మోసం చేసినందుకు గాను అరెస్టు చేసినట్లు సీఐ ప్రమోద్‌రావు తెలిపారు. సీఐ ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత జూన్ 14న ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైన మహిళకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. మంచిర్యాలకు పిలిపించుకొని పెళ్లి చేసుకుంటానని ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మహిళ పెళ్లి చేసుకోమని కోరడంతో ఒప్పుకోలేదు. దీంతో తాను మోసం చేశాడని గ్రహించింది. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసిన అనంతరం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

నాడు సాధారణ కాన్పులకు నిలయం
నేడు వైద్యులు కరువు



కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యుడు లేక ఖాళీగా ఉన్న కుర్చీ

- ఒకే సంవత్సరంలో 700 వరకు నార్మల్ డెలివరీలు
- రెండుసార్లు రాష్ట్రస్థాయిలో అవార్డు
- వేధిస్తున్న వైద్యుల కొరత
- రూ. లక్షలు విలువచేసే మందులు వృథా

కౌటాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సాధారణ కాన్పులు చేసిన ఆసుపత్రికి నేడు వైద్యులు కరువయ్యారు. సాధారణ కాన్పులకు నిలయంగా మారిన కౌటాల ఆసుపత్రి నేడు వైద్యులు లేక విలవిలాడుతోంది. ఒకే సంవత్సరంలో 700వరకు సాధారణ కాన్పులు చేసినందుకు రెండుసార్లు రాష్ట్రస్థాయిలో అవార్డు పొంది నేడు సాధారణ కాన్పులు చేసేందుకు కేవలం స్టాఫ్ నర్సే దిక్కయ్యారు. కౌటాల ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఘన చరిత్ర చూసి మూడుసార్లు నేషనల్ టీం పరిశీలించి మంచి మార్కులు కూడా ఇచ్చింది. అయినప్పటికీ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా కౌటాల ఆసుపత్రికి వైద్యులు లేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతీరోజు ఎంతో మందిరోగులు ఆసుపత్రికి వచ్చి చికిత్సలు చేయించు కుంటున్నారు.

ఇన్‌చార్జి వైద్యులతో కొన్ని రోజులు ఆసు పత్రి నడిచినప్పటికీ ఆ తరువాత పదవీ విరమణపొందిన వైద్యుడు సుంకన్న ను వైద్యాధికారిగా నియమించారు. గత నెలలో సుంక న్న అగ్రిమెంట్ ముగిసి పోవడంతో ప్రస్తుతం వైద్యులు లేక సిబ్బంది తోనే నెట్టుకు రావాల్సిన పరి స్థితి ఏర్పడింది. కాన్పుల కోసం కౌటాల మండల నుంచి కాకుండా చింతల మానేపల్లి, బెజ్జూరు నుంచి కూడా వచ్చేవారు. ప్రస్తుతం సరైన సిబ్బంది లేకపోవ డంతో ఆసుపత్రిలో సాధారణ కాన్పులు తగ్గాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కౌటాల మండలా నికి వైద్యులను నియమించి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మండల వాసులు కోరుతున్నారు.



వృథాగా పడి ఉన్న పరికరాలు

● 15 పోస్టులు ఖాళీగానే..

కౌటాల ఆసుపత్రికి ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒకరు పైచదువుల కోసం వెళ్లగా మరో పోస్టు ఖాళీగా ఉంది. ల్యాబ్ టెక్నిషియన్ పోస్టు ఖాళీగా ఉంది. గుండాయిపేట ఏఎన్ఎం హన్మ కొండకు డిప్యూ టేషన్‌పై వెళ్లిపోయింది. సీఏఎస్ పోస్టులు రెండు ఉండాల్సి ఉండగా ఒక పోస్టు ఖాళీగా ఉంది. అప్తాలిక్ అసిస్టెంట్-1, డిప్యూటీ డీపీఎంవో-1, ఎస్/ఎన్-1, ఎంపీ హెచ్‌వో-1, ఎంపీ హెచ్ఏ(ఎఫ్)-3, ఎంపీహెచ్ఏ (ఎం) -2, ఎల్‌టి గ్రేడ్2-1, ల్యాబ్ కంప్యూటర్ ఆపరేటర్- 1, డ్రైవర్-1, అటెండర్-2 పోస్టులు ఖాళీగా ఉన్నా యి. మొత్తం 31 పోస్టులకు గాను 16మంది పని చేస్తుండగా 15 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.

● కాలం చెల్లిన మందులు..



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించాల్సిన లక్షల రూపాయల విలువైన మందులు, గోలీలు పనికిరాకుండా పోయాయి. కౌటాల మండల కేంద్రంలోని పీహెచ్‌సీ బిల్డింగ్ శిథిలావస్థకు చేరడంతో కొన్నాళ్ల క్రితం కొత్త బిల్డింగ్ లోకి మార్చారు. పాత బిల్డింగ్‌లోని విలువైన మందులు, గోలీలు, సిరంజీలు, ఐవీ బాటిళ్లు, మాస్కులు, ఆపరేషన్ కోసం వాడే సీజర్లు అక్కడే వదిలేశారు. కరోనా టైంలో వచ్చిన పీపీఈ కిట్లు, ఎన్95 మాస్కులు బాక్సులు గుట్టలుగా పడి ఉన్నాయి.



వృథాగా పడి ఉన్న మందులు

‘రాజీవ్ యువ వికాసం’ అర్హుల జాబితా రూపొందించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో దరఖాస్తుల పరిశీలన మార్గదర్శకాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బ్యాంకు మేనేజర్లు, ఏపీఎంలు, కార్పొరేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించి అర్హులైన వారి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలంలోని కార్యాచరణ రూపొందించుకుని ప్రతీ దరఖాస్తును పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలని తెలిపారు. మే 15వ తేదీ వరకు సర్వే ప్రక్రియ పూర్తి చేసి జిల్లా స్థాయి కమిటీకి జాబితా అందించాలని ఆదేశించారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాసు పుస్తకం, సదరం సర్టిఫికేట్, ఇతర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు.

జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఒకే గ్రామంలో ఒక యూనిట్‌కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆయా కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. మండల కమిటీ నుంచి జాబితా వచ్చిన అనంతరం మే 21 నుంచి 30 వరకు జిల్లా స్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు అందజేస్తామని వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజేశ్వరిజ్యోషి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి నరసింహుడి సన్నిధిలో మంచిర్యాల జడ్జి పూజలు

ధర్మపురి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంచిర్యాల జిల్లా జడ్జి నాగూరి అర్పిత సోమవారం ప్రత్యేక పూజుల నిర్వహించారు. ఆలయం వద్ద జడ్జికి అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందించి ఘనంగా సత్కరించారు. అంతకు ముందు యమధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. జడ్జి అర్పిత ఆలయంలో జరిగే అన్నదానం కోసం 5,000 రూపాయల విరాళాన్ని చైర్మన్, ఈవోకు అందించారు. కార్యక్రమంలో అర్చకులు చక్రపాణి కిరణ్‌కుమార్, నంబి అరుణ్‌కుమార్, అశ్విన్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, కరీంనగర్ వాసవి సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర రమేష్, సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



కష్టపడేవారికి సంస్థలో గుర్తింపు: జీఎం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కష్టపడేవారికి సింగరేణిలో గుర్తింపు లభిస్తుందని శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం టి శ్రీనివాస్ అన్నారు. కారుణ్య నియామకాలలో భాగంగా 19 మంది యువతీ, యువకులకు నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి విద్యను, సీనియారిటీని బట్టి ఉన్నతస్థాయి వరకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు శ్రీరాంపూర్ పరిధిలో 3803 కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం ఎస్ సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, వీటీసీ మేనేజర్ వెంకట రామారావు, సీనియర్ పీవో కాంతారావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణకు దశలవారీ ఆందోళనలు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణి పరిరక్షణకు తాము దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టామన్నారు. సింగరేణి ని ప్రైవేటుపరం కాకుండా కాపాడామన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితులు వేరుగా ఉన్నాయని, సంస్థ మనుగడకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంద న్నారు. అందుకే తాము సంస్థ రక్షణకు, కార్మికుల హక్కులు కాపాడేందుకు పోరాటాలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 22న అన్ని గనులు, ఓసీపీలపై వినతిపత్రాలు సమర్పిస్తామని, 25వ తేదీన అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడతామన్నారు. సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు పానుగంటి సత్తయ్య, అన్వేష్ రెడ్డి, పొగాకు రమేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ స్పందన

మందమర్రి టౌన్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వెంటనే స్పందిస్తున్నారని అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. సోమవారం మందమర్రిలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో బాగ్యనగర్ కాలనీలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాలనీలో రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం

ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

దహెగాం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండల కేంద్రంలోని ముత్యంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలతో నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, సుప్రియ, నాయకులు ధనుంజయ్, భీమన్న, సంజీవ్, వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళను చేరదీసిన పోలీసులు

సిర్పూర్(టి), ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) పోలీసులు ఔదార్యాన్ని చాటుకున్నారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన సిరినేని శేషు కూతురు సిరినేని మౌనిక మతిస్థిమితం సరిగ్గాలేక సోమవారం సిర్పూర్ (టి) వైపు వస్తున్న క్రమంలో ఆమె దుస్తులు సరిగ్గా లేనందున మహిళా కానిస్టేబుల్ కొట్టే సుమలత ఆమెను చేరదీశారు. ఆమెకు దుస్తులను మార్చి, అన్న పానియాలు అందించారు. అనంతరం ఆమె వివరాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న తల్లిదండ్రులు శేషు సొందర్యలకు అప్పగించారు. మతిస్థిమితంలేని మహిళలను చేరదీసిన మహిళా కానిస్టేబుల్ కొట్టే సుమలతను ఎస్సై కమలాకర్, సీఐ ముత్యం రమేష్ అభినందించారు.



మహిళను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



చంద్రశేఖర్ (ఫైల్)

లక్షెట్టిపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలం ఎల్లారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మునిగంటి చంద్రశేఖర్(51) అనే వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై సురేష్ సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అర్చకత్వం చేస్తుంటాడు. ఈనెల 20వ తేదీన పనులు ముగించుకుని తన ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తున్న సమయంలో జన్నారం వైపు నుంచి లక్షెట్టిపేట వైపు వస్తున్న కారు వెనుకాల నుంచి ఢీకొట్టి వెళ్లిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కూమార్తె జాహ్నవి ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కారును పట్టుకున్న ఎస్సై..

ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎస్సై గోపతి సురేష్ వెంటనే సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన స్థలంలో క్షుణ్ణంగా పరిశీలించి మృతుడిని ఢీకొట్టిన కారు ఎరుపురంగు కారుగా గుర్తించిన ఎస్సై సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు అన్ని కోణాల్లో సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి కారును గుర్తించి పట్టుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

చెట్లు నరికిన వ్యక్తుల రిమాండ్



జైలు వద్ద నిందితులతో అటవీ అధికారులు

జన్నారం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పైడిపల్లి బీట్ చింతగూడెం సెక్షన్‌లో అక్రమంగా టేకు చెట్లు నరికిన పంద్రం శ్రీనివాస్, వెడమ మదుకర్‌లకు లక్షెట్టిపేట జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. చెట్లు నరకడంతో నిందితులను సోమవారం కోర్టులో హాజరుపర్చడంతో జడ్జి రిమాండ్ విధించినట్లు ఎఫ్ఎస్‌వో శివకుమార్ తెలిపారు. ఎఫ్‌బీవోలు లాల్‌బాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ శ్రీధర్

జైపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు జైపూర్ ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూతి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన రాటే నగేష్, చౌతకారి శ్రీకాంత్ కాగజ్‌నగర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి 500 గ్రాముల గంజాయి కొనుక్కున్నారు. వచ్చి కొంత వారు సేవించి, మిగిలిన గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి ఒక ప్యాకెట్‌ను రూ. 500 విక్రయిస్తున్నారని తెలిపారు. వారం రోజుల క్రితం కాగజ్‌నగర్‌కు వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వద్ద 500 గ్రాముల గంజాయిని ఐదు వేల రూపాయలకు కొనుగోలు చేసి తీసుకువచ్చారన్నారు. కొంత గంజాయిని విక్రయించి మిగిలిన గంజాయిని రాటే నగేష్ వద్ద ఉంచినట్లు తెలిపారు. సోమవారం నగేష్, శ్రీకాంత్ గంజాయిని విక్రయించడానికి రాగా టేకుమట్ల రోడ్డు పక్కన ఉన్న ఇందారం గ్రామంలో ప్లాంటేషన్ వద్ద ఉండగా పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి 102 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

బెల్లంపల్లి,ఏప్రిల్21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలో గల దాసరి జ్యోతి అనే మహిళ ఇంట్లో ఈ నెల 18న దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాళ్లగురిజాల సీఐ అఫ్జలొద్దీన్ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారించగా సీసీ కెమెరాల ఆధారంగా చోరీకి పాల్పడిన స్వప్నతో పాటు మరో ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారన్నారు. దీంతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు సీఐ తెలిపారు.

కాకతీయ హిల్స్‌లో దొంగతనం

- 14 తులాల బంగారు నగల చోరీ



ఇంటిని పరిశీలిస్తున్న సీఐ అశోక్

నస్పూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ హిల్స్‌లో నివాసం ఉంటున్న భూపెల్లి లావణ్య ఇంట్లో దొంగలు పడి బంగారు అభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు. మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ చెప్పిన వివరాల ప్రకారం....ఈ నెల 18న తన కుమారుడితో కలిసి ఇంటికి తాళం పెట్టి పెళ్లికి వెళ్లింది. సోమవారం ఇంటికి వచ్చి చూసే సరికి తాళం పగులగొట్టి ఉన్నది. ఉదయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. ఇంట్లో ఏవరూ లేకపోవడంతో దొంగలు తాళం పగులగొట్టి లోపలకు వెళ్లి బీరువాలో ఉన్న 14 తులాల బంగారు అభరణాలు, ఐదు వేల నగదును ఎత్తుకెళ్లారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి సీఐ అశోక్, ఎస్సై జితేందర్ ఆధారాలను సేకరించారు. డ్వాగ్ స్క్వాడ్ రప్పించి చుట్టు పక్కల గాలింపు ముమ్మరం చేశారు. ఫింగర్ ప్రింట్ నిపుణులు చేరుకుని ఆధారాలను సేకరించారు. ఫిర్యాదు అందడంతో సబ్ ఇన్స్‌పెక్టర్ జితేందర్ కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకోవడం కోసం మూడు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ అశోక్ తెలిపారు.

అంచలంచెలుగా ఎదుగుతూ..

(5వ పేజీ తరువాయి)

ఇతర పనుల నిమిత్తం వస్తుంటారు. వైద్యపరంగా సైతం మంచిర్యాలకు మంచి పేరు ఉంది. ప్రస్తుతం ఇక్క డ అధునాతన వైద్య సౌకర్యాలున్న కార్పొరేటు ఆసుపత్రులు, ఇతర వైద్యశాలలతోపాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రం అందుబాటులో ఉండటంతో మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలతోపాటు మహారాష్ట్రలోని సిరొంచ తాలుకాకు చెందిన ప్రజలు చికిత్స కోసం వస్తుంటారు. త్వరలో 350 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడికల్ కళాశాలకు అనుబంధంగా మరో 350 పడకల ఆసుపత్రి కూడా ఏర్పాటు కానుండటంతో మరిన్ని ఉన్నత వైద్య సేవలు అందనున్నాయి.

● నెరవేరిన దశాబ్ధాల కల..

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడటంతో ప్రజల దశాబ్ధాల కల నెరవేరినట్లయింది. ముఖ్యంగా ఆరేడు సంవత్సరాలు గా కార్పొరేషన్ అంశం ప్రజలను ఊరిస్తూ వస్తోంది. నస్పూర్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలను విలీనం చేస్తూ మంచిర్యాలను కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని 2019 మార్చిలో గోదావరిఖని పర్యటనకు వచ్చిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. మంచిర్యాల పట్టణ కేంద్రంగా నగర పాలక సంస్థగా ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మంచిర్యాలను నగర పాలక సంస్థగా మార్చేందుకు జనాభా, ఆర్థిక ప్రాముఖ్యతపై రిపోర్టు ఇవ్వాలని 2019 ఏప్రిల్ 23న అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఐదేళ్లు గడిచినా కేసీఆర్ హామీ నెరవేరకపోగా, మంచిర్యాల ప్రస్తుత ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ప్రత్యేక కృషితో ప్రజల కల సాకారమైంది.

● చైర్మన్లుగా 11 మంది పదవుల అలంకరణ..

మంచిర్యాల మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 11 మంది చైర్మన్ పదవిని అలంకరించారు. కార్పొరేషన్‌గా తొలి ఎన్నికలు 12వ చైర్మన్ పదవి కోసం జరు గనున్నాయి. మున్సిపల్ ప్రథమ చైర్‌పర్సన్‌గా పట్టణానికి చెందిన కేవీ రమణయ్య పదవిని అలంకరించగా 1956 నుంచి 1957 వరకు కొనసాగారు. 1957 నుంచి 1959 వరకు శ్రీరామోజు లక్ష్మీకాంతం, 1959-1962 ముత్తినేని అర్జున్‌రావు, 1963-1971 గడ్డం నర్సింహారెడ్డి పదవులు అలంకరించారు. అనంతరం 1971-1982 వరకు ప్రత్యేకాధికారి పాలన విధించారు. 1982- 1985 వరకు చల్లూరి చంద్రయ్య చైర్మన్‌గా వ్యవహరించగా, 1985-1986 కొప్పుల రాజలింగు, 1986-1987 తిరిగి ప్రత్యేకాధికారి పాలన, 1987 -1992 వరకు రాచకొండ కృష్ణారావు, 1992-1995 వరకు ప్రత్యేకాధికారి పాలన, 1995-2000 రాచకొండ కృష్ణారావు, 2000-2005 మంగీలాల్ సోమాని, 2005-2005 ప్రత్యేకాధికారి పాలన, 2005-2010 రాచకొండ కృష్ణారావు, 2010-2014 ప్రత్యేకాధికారి పాలన, 2014 నుంచి 2019 వరకు మామిడిశెట్టి వసుంధర, 2019 నుంచి 2023 వరకు పెంట రాజయ్య, 2023 నుంచి 2024 వరకు సంవత్సరం పాటు రావుల ఉప్పలయ్య చైర్మన్ పదవిని అలంకరించారు. కాగా 2025 ఫిబ్రవరి 27న కౌన్సిల్ పదవీకాలం ముగియడంతో ఆ రోజు నుంచి ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోంది.

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు

భీమిని, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : గేదలు, గొర్రెలు, మేకల యజమానులు గాలికుంటు వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి కిరణ్ కుమార్ కోరారు. సోమ వారం మండలంలోని మల్లీడి గ్రామంలో 300 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. వ్యాధి సోకిన పశువులు ఎప్పుడూ ముడుచుకొని పడుకుంటాయన్నారు.వ్యాధి సోకిన పశువులు 30 నుంచి 40 శాతం చనిపోతాయన్నారు. ముందస్తు నివారణలో భాగంగా టీకాలు ప్రతీ ఒక్క రైతు తమ పశువులకు వేయించుకోవడమే ఉత్తమం అన్నారు. ఈ కార్యక్రమంలో అటెండర్ శేఖర్, రైతులు పత్తిపాక జగదీష్ పాల్గొన్నారు.

దెబ్బతింటున్న పర్యావరణ సమతుల్యత

- అంతరించిపోతున్న అడవులు, గుట్టలు...
- వాతావరణంలో పెను మార్పులు..
- నేడు ధరిత్రి దినోత్సవం...





చెత్త కుప్పలకు పెట్టిన నిప్పు(ఫైల్)

నస్పూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : నగరీకరణతో పచ్చదనం, అడవులు నాశనం అవుతున్నాయి. అరుదైన జీవ జాతులు కను మరుగవుతున్నాయి. రకరకాల పక్షులు అంతరించి పోతున్నాయి. మొత్తంమీద జీవ సమతుల్యత దెబ్బతింటోంది. మనిషి స్వార్థం వినాశనానికి దారితీ స్తోంది. భూ మండలంపై పచ్చని చెట్లలో పక్షుల కిలకిలరాగాలతో ప్రకృతి సోయగాలను పంచుతూ కోట్ల జీవ జాతులు అలరారుతున్న జీవ గ్రహ భూగోళం ఇది. సూర్య కుటుంబంలో ఇతర గ్రహానికి లేని అత్యంత ప్రత్యేకత మానవులు నివసించే భూగోళానికి ఉంది. మానవ తప్పిదాల ఫలితంగా భూగోళం అత్యధిక వేడితో రగిలిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. విచ్చలవిడిగా వాహనాల వాడకం, పరిశ్రమలు, యంత్రాలు, ప్లాస్టిక్‌ను కాల్చడం తదితర కాలుష్యాలు విచ్చలవిడిగా పెరిగినందున భూగోళం భగ్గుమంటోంది.

ప్రభుత్వాలు మేల్కొని రక్షణ చర్యలు పాటించకపోతే మా నవ జాతితో పాటు కోట్లాది జీవుల మనుగడ ప్రశ్నా ర్థకమయ్యే ప్రమాదం పొంచి ఉంది. అడవుల జిల్లాగా పేరుగాంచిన జిల్లాలో అత్యధిక వేడి కలిగి ఉన్నదని పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారు. మం చిర్యాల జిల్లాలో గతేడాదిలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు చేరాయంటే ఇక్కడ పరిస్థితి ఏలా ఉంటుందో తెలిసి పోతోంది. ప్రస్తుతం ఏప్రిల్‌లో 42 డిగ్రీలు దాటి ఎండ లు మండిపోతున్నాయి. ఈ నెల 22న ప్రపంచ ధరి త్రి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

● దినోత్సవ నేపథ్యం...

భూగోళాన్ని ఆరోగ్య వంతంగా, నివాస యోగ్యంగా ఉంచా లన్న లక్ష్యంతో ఏప్రిల్ 22, 1970న తొలిసారి దినోత్సవాన్ని జరిపారు. అప్పటి నుంచి ప్రతి యేటా ఈ దినోత్స వాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో ఇంధనాల ను వృధా చేయడం, అత్యధిక జనాభా వలన కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలన్నదే దీని ముఖ్య ఉద్దేశ్యం. అంతే కాకుండా గాలి, నీరు, పరిసరాలు కలుషితం కాకుండా ప్రజలను చైతన్య పర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేశారు. భూతాపం పెరగడంతో పర్యావరణంలో పెనుమార్పులు చోటు చేసుకుని జీవరాశుల మనుగడను దెబ్బతీస్తున్నాయి, వాతావరణంలో మార్పుల కారణంగా జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. సుస్థిరమైన జీవన శైలి వైపు చర్యలు తీసుకోవాలనే ఆలోచన ధరిత్రి దినోత్సవం సూచిస్తోంది.

● మనిషి స్వయం కృతాపరాధమే...

ఇష్టారీతిన ప్లాస్టిక్ వాడకం, నేలపై చెత్తచెదారం, నదుల కలుషితం చేయడం, అడవులను నరకడం, మనిషి చేస్తున్న తప్పిదాలే. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటుతున్నయంటే నీరందక జనం అల్లాడిపోతున్నారంటే అందుకు కారణం మనిషి చేసుకున్న స్వయం కృతాపరాధమే. నేడు భూమి మీద స్వచ్ఛమైన వాతావరణం దొరకని పరిస్థితి ఏర్పడింది. భూమి మీద విడుదల అయిన ఇతర వాయువులు దీర్ఘకాలంగా, స్థిరంగా ఉండి వాతావరణాన్ని వేడెక్కించడానికి దోహదపడుతోంది. విచ్చల విడిగా అడవులను నరకడం, పచ్చదనం పెంపుపై శ్రద్ధలేక పోవడం, కాలం చెల్లిన వాహనాలు, పంటలకు విచక్షణా రహితంగా పురుగు, ఎరువులను వాడడం కారణంగా వాటి ద్వారా విడుదల అయ్యే వాయువుల వలన వేడి పెరగడానికి ప్రధాన కారణమవుతోంది. సహజ ఇంధనాలు కట్టెలు, బొగ్గు, పెట్రోల్, డీజిల్ వంటి వాటిని వాడటం వలన రకరకాల వాయువులు వెలువడుతోంది.

● కారణాలు అనేకం...

వివిధ రకాల వాహనాల నుంచి వెలువడే రసాయన వాయువులు భూగోళంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పరిశ్రమల ద్వారా వెలువడే కాలుష్యం, కాలం చెల్లిన వాహనాల నుంచి వెలువడే వాయువులు ప్రధాన కారణమవుతున్నాయి. గాలిలో వాయువుల శాతం విపరీతంగా పెరిగిపోతోంది. రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, తదితర వాటినుంచి వెలువడే ప్రమాదకర క్లోరోఫ్లోరోకార్బన్ వాయువులు, భూ ఉపరితలంపై పాలిథిన్ ఉత్పత్తులు, కాంక్రీట్ నిర్మాణాలతో పూర్తిగా నిండిపోయి భూ వాతావరణం మరింత వేడెక్కుతోంది. భూగోళంలో పచ్చదనం అంతరించిపోతున్నందున వాతావరణ వేడి తీవ్రను పెంచుతోంది. ఫలితంగా ఆకాలవర్షాలు, వరదలకు అనేక మార్పులకు కారణలవుతున్నాయి.

● ఇలా చేద్దాం...

సౌర శక్తి వినియోగాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ద్విచక్ర, వ్యక్తి గత వాహనాలకు బదులు ఎక్కువ శాతం ప్రభుత్వ బస్సు, రైలుల్లో ప్రయాణం చేయాలి. చెట్లను నరకడం మాని వాటిని సంరక్షించి, విరివిగా మొక్కల పెంపకం చేపట్టాలి. ఇంధనాలను తక్కువగా అత్యవసరాలకు మాత్రమే వినియోగించాలి. పంటలకు రసాయన ఎరువులు, రసాయనాలను వీలైనంత వరకు తగ్గించాలి. మానవులు ప్రకృతి సహజత్వానికి హాని కలిగించే పనులను చేయకుండా ఉండాలి. జీవ కోటికి బతుకునిచ్చి ప్రకృతి ప్రేమికులగా మారాలి. జీవకోటికి నివాస యోగ్యమైనది భూమి ఒక్కటి, మన ఇల్లు, మన ఆస్తి భవిష్యత్ తరాల కోసం సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది.

బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్ఐకి సన్మానం

జైపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అదనపు ఎస్ఐ నాగరాజు ములుగు జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, ఎస్ఐ శ్రీధర్ సన్మానించారు. ఏసీపీ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, పనిచేసే చోట ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, పోలీసులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

కాసిపేట, ఏప్రిల్21 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ సిమెంటు కంపెనీ ఏ యాజమాన్యం చేతిలో ఉన్నా స్థానికంగా ఆదివాసీ గూడాల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి కట్టుబడి ఉండాలని కోరుతూ సోమవారం ఆదివాసీ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు మడావి వెంకటేశ్ కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతి పత్రం అందజేశారు. 1980లో దేవాపూర్ ఆదివాసీ గిరిజన గూడెంలో బీర్ల యాజమాన్యం ఓరియంట్ సిమెంట్ కంపెనీని ఏర్పాటు చేసిందన్నారు. ఇటీవల అదానీ గ్రూపు సిమెంట్ కంపెనీని కొనుగోలు చేసిందన్నారు. పరిశ్రమ ఎవరి చేతులో ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకశాలు కల్పించి ఆదివాసీ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు.

నేడు భూభారతిపై అవగాహన

కోటపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : కోటపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రామవేంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, గ్రామ పెద్దలు, పాల్గొనాలని కోరారు.

భీమారం : భీమారంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 9 గంటలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నట్లు తహసీల్దార్ సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, హాజరుకావాలని కోరారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

మందమర్రిరూరల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొన్నారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు నరేందర్‌ను గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఎంఈవో దత్తు మూర్తి మాట్లాడారు. నరేందర్ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రతి ఉద్యోగికి విరమణ సహజమని తెలిపారు. గ్రామస్థులు రవీందర్ రావు, శ్రీనివాస్ ఉన్నారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

కోటపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లోని యువకులతో పాటు ప్రజలంతా అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని అన్నారం గ్రామంలో ఆర్ఎస్ఐ వెంకటేష్, స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. గ్రామలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి ప్రాముఖ్యతపై వివరించారు. రోడ్డు భద్రత నిబంధనలు, ఆన్‌లైన్ సైబర్ క్రైమ్‌లు, మహిళల పట్ల గౌరవంగా ఉండాలని, మావోయిస్టులకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడవ ద్దని తదితర అంశాలపై వివరించారు. అనంతరం గ్రామంలోని యువకులకు వాలీబాల్ కిట్‌లు అందించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



యువకులకు వాలీబాల్ కిట్‌లు అందిస్తున్న ఎస్ఐ రాజేందర్

ఘనంగా పోషణ పక్షోత్సవం

జన్నారం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేండ్లగూడ అగన్‌వాడీ 2 కేంద్రంలో పోషణ పక్షోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సూపర్ వైజర్ కవిత మాట్లాడుతూ ప్రతి గర్భిణి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించే ఆరోగ్యలక్ష్మీ స్కీం ద్వారా అందించే ఒకపూట సంపూర్ణ భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అనంతరం పౌష్టికాహారం, రక్తహీ నత, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాజమణి, ప్రమీల, తిరుపతమ్మ, ఆయాలు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న సూపర్ వైజర్, టీచర్లు

27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

దండేపల్లి, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలోని 2025-26 విద్యా సంవత్సరంగాను 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలకు ఈనెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంఈవో దుర్గం చిన్నయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామగిరి రమేష్‌లు సోమవారం ఓప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసకున్న విద్యార్థులు ప్రవేశ పరీక్ష సంబంధించిన హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. వివరాలకు 9908271789లో సంప్రదించాలన్నారు.

కన్నయ్య మృతికి కారణమైన వారిని శిక్షించాలి

వేమనపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మంగెనపల్లి గ్రామానికి నాయిని కన్నయ్య అనే గిరిజన యువకుడి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకురాలు మర్మల మల్లేశ్వరి పేర్కొన్నారు. సోమవారం బుయ్యారం గ్రామంలోని రహద దారిపై నిరసన తెలిపారు. కన్నయ్య మృతికి కారణమైన ఎనగంటి చిన్నన్న, అతడి భార్యపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎనగంటి చిన్నన్న కొడుకు హరీష్‌పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు రామయ్య, మర్మల బుచ్చయ్య పాల్గొన్నారు.

దండేపల్లి: కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని మాకులపేట పంచాయతీ పరిధిలోని రామునిగూడెంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కె అబ్దుల్లా, సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజీత్‌కుమార్, నాయకులు పరమేష్, హరి, రఘు, లచ్చు, చిన్న జలపతి, రాజు, కృష్ణ, రవి, శంకర్, గోపాల్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడొద్దు

కలెక్టర్ కుమార్ దీపక్

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

లక్షెట్టిపేట, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పడకూ డదని రైతులు ఇబ్బంది పడితే సహించేది లేదని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మండలంలోని గుల్లకోట, వెంకట్రావుపేట, కొత్తూర్ గ్రామాల్లో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్ల కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం జిల్లాలో మొత్తం 321కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 3,31,935 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుక అంచనా వేశామని అందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ కొసం సామియానాలు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ధాన్యం తెచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నిబంధనలను రైతులకు కలెక్టర్ వివరించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట ఐకేపీ ఏపీఎం లక్ష్మితో పాటు కొనుగోలు కేంద్రం నిర్వహకులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి: రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ మద్దతు ధర కల్పిస్తామని, కొనుగోలు కేంద్రాలు అన్నదాతలకు వరలాంటిందని లక్షె ట్టిపేట ఏఎంసీ చైర్మన్ దాసరి ప్రేమ్ చందు అన్నారు. కన్నెపల్లిలో సోమవారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మోహన్, ముత్తె నారాయణ, నాయకులు చుంచు నగేష్, తిరుపతి, శంకరయ్య, మహేష్, ఐకేపి సెంటర్ ఇన్‌చార్జి జనార్ధన్ పాల్గొన్నారు.

సైన్స్ శిక్షణ శిబిరం పోస్టర్ల విడుదల

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సైన్స్ కేంద్రంలో నిర్వహించిన ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 12 రోజుల పాటు సైన్స్ కేంద్రంలో ఉచిత సైన్స్ శిక్షణ ఉంటుందన్నారు. శిబిరం కోసం ఇప్పటి వరకు 212 మంది విద్యార్థులు వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. మొత్తం 100 మంది విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈవో యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు పాల్గొన్నారు.

యాసంగి ధాన్యం బకాయిలు పూర్తిగా చెల్లించాలి

జిల్లాలో యాసంగి 2022-23 సంవత్సరానికి సంబంధించి ధాన్యం బకాయి ఉన్న రైసుమిల్లర్లు బకాయిలు వెంటనే పూర్తిగా చెల్లించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారులు, రైసు మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2022-23 సంవత్సరానికి గాను రైసుమిల్లులకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా ఆక్షన్ ధాన్యం బకాయి ఉన్న దాదాపు రూ. 87 కోట్ల రైసుమిల్లులను వెంటనే చెల్లించాలని, కోటి రూపాయల లోపు ఉన్న వారు తక్షణమే చెల్లించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

'ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు తొలగించాలి'

బెల్లంపల్లి, ఏప్రిల్21 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో తన భార్య బండి ఉమాదేవి పేరును తొలగించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఇంటిలో లేని సమయంలో అధికారులు లబ్దిదారుల సర్వే చేపట్టారని జాబితాను తన భార్య పేరు వచ్చే వరకు తెలియదని వినతిలో పేర్కొన్నారు. లబ్దిదారుల జాబితా నుంచి పేరు తొలగించి కమిషనర్‌కు సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు..

పట్టణంలోని మున్సిపాలిటిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగినట్లు ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని 34 వార్డులు ఉండగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 2941 దరఖాస్తులు వచ్చాయి. పలు వార్డుల్లో అధికార పార్టీ నాయకులు అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చినట్లు తెలుస్తుంది. కొందరు నాయకులు సొంత నివాసాలు ఉన్నా తమ బంధువుల పేర్లను లబ్దిదారుల ఎంపికలో చేర్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పేద ప్రజలకు భూములను పంచాలి

జన్నారం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చింతగూడ లోని సర్వే నెంబరు 81/1లో గల భూమిని పేద ప్రజలకు పంచాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంట్ జిల్లా కార్యదర్శి దేవరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు ఏండ్లుగా భూమి కోసం పోరాడుతున్నారని, ఇప్పుడు అటవీ శాఖ అదికారులు ఈ భూమి అటవీ భూమి అంటూ అనడం సరికాదన్నారు. ఈ భూమి మొత్తాన్ని పేద ప్రజలకు అందజేయాలని కోరారు. మండల కార్యదర్శి పురంశెట్టి బాపు, నాయకురాల్లు రజిత, నాగలక్ష్మీ, పోసక్క, విజయ, రమాదేవి, లక్ష్మీ, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



దివ్యాంగులను అభినందిస్తున్న ఎంఈవో చిన్నయ్య

దండేపల్లి, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని ద్వారక ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలోని గ్రాడ్యుయేషన్ సెర్మోని నిర్వహించి, ప్రాథమిక విద్య ముగించుకున్న 5వ తరగతి విద్యార్థులకు ఎంఈవో ప్రాథమిక విద్య పట్టా పత్రం అందజేయగా, పిఎంశ్రీ దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలోని సోమవారం రోల్ మోడల్ కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు నరసయ్య, శ్రీనివాస్, హెచ్ఎం నీరటి సురేష్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు నర్సయ్య, సురేందర్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఏర్పాటు

లక్షెట్టిపేట, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలోన రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. నూతన మండల అద్యక్షుడిగా పాలమాకుల సు రేందర్‌రెడ్డి, ఉపాద్యక్షుడిగా ముస్కు రత్నాకర్‌రెడ్డి, కేతిరెడ్డి రజూకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బోడ సతీష్‌రెడ్డి, సహాయక కార్యదర్శిగా నాగిరెడ్డి సంతోష్ రెడ్డి, కేతిరెడ్డి వినోద్ రెడ్డి, నాగిరెడ్డి అనంత్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా కేతి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రాల అజయ్‌రెడ్డి, గడ్డం మల్లారెడ్డి, కోశాధి కారిగా కేతిరెడ్డి బుచ్చిరెడ్డిలను ఎన్నుకున్నారు. వీరికి సలహాదారులుగా కేతిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కేతిరెడ్డి భూంరెడ్డి, గాగిరెడ్డి చుక్కారెడ్డి, కేతిరెడ్డి బాపురెడ్డిలను నియమించారు.



'రెవెన్యూ కార్యాలయంలో వసూళ్ల దందా'

కాగజ్‌నగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ సర్టిఫికెట్ల కోసం పలువురు అధికారులు, సిబ్బంది దరఖాస్తుదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కలెక్టర్ వెంకటేష్ దోత్రే దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరు కాగా ఈ సదస్సులో సమస్యను వివరించారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి అక్రమదందాను అరికట్టి బాధ్యులపై తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

- లక్షల రూపాయల వ్యయం....తీరని దాహం
- నీటి తొట్లపై అధికారుల నిర్లక్ష్యం



నీరులేని తొట్లు.. మూగజీవాల పాట్లు

వాంకిడి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండిపోతున్నాయి.. చెరువులు, వాగుల్లో నీరు ఇంకిపోతున్నాయి. గ్రామాల్లో పశుగ్రాసం, నీరు దొరకక మూగజీవాలు దాహంతో అలమటిస్తున్నాయి. పశువుల దాహార్తి తీర్చడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి తొట్లు అధికారుల అవగాహన లేమితో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అవసరంలేని ప్రదేశాలు, నీటి వసతి లేని స్థలాల్లో నిర్మాణాలు చేపట్టడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నీటి తొట్టెలు నాసిరకంగా ఉండడంతో ఏళ్లు గడవముందే పగుళ్లు తేలి ప్రజాధనం మట్టిపాలవుతోంది. గ్రామాల్లో ఉన్న బోర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సిన పంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది.

ఉపాధిహామీ పథకంలో నిర్మాణాలు

జిల్లాలోని 15 మండలాల్లో దాదాపు ఎనిమిది లక్షలకు పైగా పశువులు, మూగజీవాలు ఉన్నాయి. వేసవికాలంలో గ్రామాల సమీపంలోని వాగులు, ఒర్రెలు, చెరువులు ఎడారులుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటి దాహార్తి తీర్చేందుకు 2013లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఒక్కో దానికి 14వేల రూపాయలు వెచ్చించి జిల్లా వ్యాప్తంగా 428 నీటితొట్టెలు నిర్మించారు. వీటి నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయతీలకు అప్పగించారు. కొన్నిచోట్ల వినియోగంలోలేక శిథిలావస్థకు చేరుకోగా మరికొన్ని చోట్ల ఒక్కనాడు కూడా వీటిలో నీరు నిల్వచేసిన దాఖలాలు లేవు. దీంతో మూగ జీవాల దాహం తీరక లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నీటి తొట్లు నిరుపయోగంగా ఉండడంతో ఇంటి పరిసర ప్రాంతాల్లో, అక్కడక్కడ నిల్వ ఉన్న మురుగునీటితో మూగజీవాలు దాహార్తి తీర్చుకుంటున్నాయి.

నీటి తొట్లను ఉపయోగంలోకి తీసుకురావాలి

-బండె తుకారాం,
మాజీ సర్పంచ్, వాంకిడి



మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన నీటి తొట్టెలను అధికారులు ఉపయోగంలోకి తీసుకురావాలి. వేసవిలో చెరువులు, కాలువలు, వాగుల్లో నీరు ఇంకిపోయి పశువులకు దాహార్తి తీర్చేందుకు ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వం నిర్మిచిన నీటి తొట్టెలు నిరుపయోగంగా ఉండడంతో ఇంటి సమీపంలో నిల్వ ఉన్న మురుగునీటిని మూగజీవాలు తాగుతున్నాయి. అధికారులు నీటి తొట్టెలను ఉపయోగంలోకి తీసుకువచ్చి పశువుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి.

మండలాల వారీగా నిర్మించిన నీటి తొట్టెలు

ఆసిఫాబాద్	11
వాంకిడి	08
బెజ్జూరు	06
జైనూరు	55
చింతలమానెపలి	01
దహెగాం	74
తిర్యాణి	28
సిర్పూర్(టి)	06
సిర్పూర్(యు)	41
రెబ్బెన	14
లింగాపూర్	15
కౌటాల	10
కెరమెరి	78
కాగజ్‌నగర్	81
మొత్తం	**428**

సమస్యల పరిష్కారానికే భూ భారతి

- కలెక్టర్ వెంటేష్ దోత్రే



సిర్పూర్(టి)లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్/సిర్పూర్(టి), ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి ఆర్‌వోఆర్ నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ వంజీరి రైతు వేదికలో, సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భూ భారతి చట్టం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రికార్డుల్లోని తప్పుల సవరణకు తహసీల్దార్ కార్యాలయంలో సరిచేసుకునే అవకాశం కల్పించినట్టు తెలిపారు. ధరణి పోర్టల్ పార్ట్-బిలో ఉన్న భూములకు భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. భూభారతిపై ప్రతీఒక్కరికి అవగాహన ఉండాలన్నారు.

ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ ధరణిలో పరిష్కారంకాని సమస్యలు భూ భారతితో పరిష్కారం అవుతాయన్నారు. ఈ చట్టం అమలు చేసేందుకు నిపుణులతో కమిటీ వేసినట్టు పేర్కొన్నారు. సులభమైన పద్ధతి ద్వారా పరిష్కరించేందుకు అన్నిఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ప్రధానంగా అర్జీ విధానంతో స్థానికంగా పరిష్కరించుకునేందుకు అవకాశం ఉన్నట్టు పేర్కొన్నారు. తహసీల్దార్ స్థలాన్ని పరిశీలించేందుకు, భూ సర్వే చేసేందుకు అన్ని హక్కులు కల్పించినట్టు పేర్కొన్నారు.

సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ ధరణి కేవలం సీఎం కేసీఆర్, వారి కుటుంబసభ్యుల కోసం చేసుకున్నదేనని అన్నారు. ధరణితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరిగినట్టు తెలిపారు. ధరణి పేరిట దోపిడి చేసుకున్నట్టు తెలిపారు. కొత్తగా వచ్చిన చట్టంలో మార్పులు రావటం శుభపరిణామన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా, వ్యవసాయ శాఖాధికారి మనోహర్, తహసీలార్లు కిరణ్ కుమార్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పక్కన ఎమ్మెల్సీ దండె విఠల్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల

వేతనాలు ఇవ్వాలని డీబీసీడీవోకు వినతి



డీబీసీడీవో సజీవన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): బీసీ హాస్టల్ వర్కర్స్‌కు 12 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో డీబీసీడీవో(డిస్ట్రిక్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) సజీవన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌కు 12 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. రూ.13,600 వేతనంతో జీవిస్తున్న తమకు నెలనెలా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈఎస్‌ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని సమస్యలు పరిష్కరించాల ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డి బ్రహ్మానందం, వర్కర్‌లు, నాయకులు అన్వర్‌హుస్సేన్, లక్ష్మి, శారద, పార్వతి, శకుంతల, పోషక్క, సరోజ, జ్యోతి, సుజాత, లలిత తదితరులు పాల్గొన్నారు.

రేపు భూ భారతిపై అవగాహన సదస్సు

బెజ్జూరు/చింతలమానేపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు, చింతలమానేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికల్లో బుధవారం భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న తహసీల్దార్లు భూమేశ్వర్, మునావర్ షరీఫ్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కలెక్టర్, అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్‌లతో పాటు ఎమ్మెల్సీ దండె విఠల్, హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

కెరమెరిలో 24న..

కెరమెరి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 24న భూభారతి చట్టంపై మండలంలోని కేస్లాగూడ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దత్తుప్రసాద్‌రావు తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

శిథిలావస్థలో గ్రామ పంచాయతీ భవనం

- పొంచి ఉన్న ప్రమాదం



పగుళ్లు తేలిన పంచాయతీ భవనం గోడలు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబ్బా గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరింది. జీపీ భవనం పగుళ్లు తేలి పెచ్చులు రాలిపోవడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. శిథిలావస్థకు చేరిన భవనంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పంచాయతీ భవనం నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



పెచ్చులూడిన పంచాయతీ భవనం

వితంతు పింఛన్ ఇప్పించండి

- ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన మహిళలు



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తమ భర్తలు మరణించారని వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ పలువురు మహిళలు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించారు. కలెక్టరేట్ భవనంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అదనపు కలెక్టర్ దీపక్ తివారి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు..

- రెబ్బెన మండలం ఎడవెల్లికి చెందిన రాథోడ్ సుజాత, సిర్పూర్(టి) మండల కేంద్రానికి చెందిన మచ్చ సుశీల, ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామపంచాయతీ పరిధిలోని భాగ్యనగర్‌కు చెందిన లక్ష్మీబాయి తమ భర్తలు మరణించారని వితంతు పింఛన్ మంజూరుచేయాలని దరఖాస్తు చేసుకున్నారు.
- చింతలమానేపల్లి మండలం రణవెల్లికి ఎందిన చిట్యాల శంకర్ తాను కొనుగోలు చేసిన భూమిని తనకు తెలియకుండా ఇతరులు పట్టామార్పిడి చేసుకున్నారని, పట్టాను రద్దుచేసి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.
- ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామానికి చెందిన దుర్గం ధర్మయ్య తమ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే రహదారిని కొంతమంది అక్రమంగా ఆక్రమించారని ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.
- చింతలమానేపల్లి మండలం రణవెల్లికి చెందిన చంద్రయ్య భూమికి సంబంధించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసి పట్టాపాసుపుస్తకం మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.
- దహెగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన శంకర్ తనకు వచ్చే పెన్షన్ నిలుపుదల అయిందని పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం

రెబ్బెన, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం ఇందిరానగర్ దుర్గాదేవి మహంకాళి దేవస్థాన ప్రధాన అర్చకుడు దేవర వినోద్ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ రాంమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబలి తాగటంతో వడదెబ్బ తాకదన్నారు. ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవిలో అంబలి తాగటం వల్ల ఆలసట ఉండదన్నారు. ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. దేవర వినోద్ స్వామి మాట్లాడుతూ భక్తులు, ప్రయాణికులకు కోసం ఏటా ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మోడం తిరుపతిగౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మనేని అహల్యాదేవి, మాజీ జడ్పీటీసీ వేముర్ల సంతోష్, మోడెం సుదర్శన్ గౌడ్, లావుడే రమేష్, దుర్గం దేవాజీ, పెసరి మధునయ్య, కుందారపు శంకరమ్మ, అన్నపూర్ణ, అరుణ పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారుల నిరసన

- జూబ్లీ మార్కెట్‌లోనే విక్రయాలు కొనసాగించాలని డిమాండ్



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న వ్యాపారస్తులు

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రాజంపేటలోని జూబ్లీ మార్కెట్‌లో కొనసాగుతున్న కూరగాయల మార్కెట్‌లోనే కూరగాయల విక్రయాలు కొనసాగించాలని పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ కూరగాయల విక్రయాలు చేయకూడదని డిమాండ్ చేస్తూ సోమవారం కూరగాయల వ్యాపారులు మార్కెట్ బంద్ పాటించి కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా జూబ్లీ మార్కెట్‌లో కూరగాయల విక్రయాలు సజావుగా కొనసాగుతున్నాయని ఇటీవల కొందరు వ్యాపారులు పట్టణంలోని రోడ్లపై విక్రయాలు జరపడంతో తమ వ్యాపారాలు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సౌకర్యాలతో నిర్మించిన జూబ్లీ మార్కెట్‌లోనే కూరగాయల విక్రయాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కోవలక్ష్మికి విన్నవించారు. కార్యక్రమంలో కూరగాయల వ్యాపారులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే కోవ లక్ష్మి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, నాయకులు

జైనూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించతలపెట్టి బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. మండలంలోని దుబ్బగూడలో కార్యకర్తలతో కలిసి చలో వరంగల్ సభ పోస్టర్లను ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం పేద బడుగు వర్గాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అధిక నిధులు మంజూరు చేసి తాగునీరు, విద్యుత్, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు వరంగల్ సభకు తరలివెళ్లేందుకు ప్రణాళిక రూపొందించామని ఆ స్థాయిలో గట్టి ప్రయత్రాలు చేస్తున్నామని తెలిపారు. మారుమూల గ్రామాల్లో బీఆర్ఎస్ జరతోత్సవం సభ పట్ల ప్రజలకు ఆవగాహన కల్పించి వారిని ఎక్కువ సంఖ్యలో సభకు తీసుకోచ్చేల కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అనంతరం జైనూరు మండల నూతన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాంబ్లే బాబా సాహేబ్‌కు శాలువ కప్పి సన్మానించారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇంతీయాజ్ లాల, మాజీ సర్పంచులు మడావి భీంరావ్, కుంర శాంరావ్, మేస్రాం పార్వతీబాయి, మేస్రాం నాగోరావ్, అంబేద్కర్ సంఘం నాయకులు కాంబ్లే అన్నారావ్, వాగ్మారె శేషరావ్, సోనకాంబ్లే సిద్దు తదితరులు పాల్గొన్నారు.

పైపు లైన్ లీకేజీతో నిలిచిపోయిన నీటి సరఫరా



ఇట్యాల సమీపంలో పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీరు

దహెగాం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రధాన పైపులైన్ లీకేజీతో దహెగాం మండలానికి మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. ఇట్యాల గ్రామ సమీపంలోని ప్రధాన పైపులైన్ లీకేజీ కావడంతో నీరు నిలిచి పోయింది. దీంతో దహెగాం మండలవ్యాప్తంగా ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలంలో నీటి అవసరాలను తీర్చుకోవడానికి చేతి పంపుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితిని నెలకొంది. ఈ విషయమై ఏఈ సాయికృష్ణను సంప్రదించగా పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కౌటాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోదంపల్లి గ్రామంలో సోమవారం పశువైద్యాధికారిణి డాక్టర్ అంజలి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీకాల పంపిణీ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగుతుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు టీకాలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది భిక్షపతి, ప్రకాష్, ఖదీర్, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

రెబ్బెన, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం తీసుకోవటం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుపతమ్మ తెలిపారు. సోమవారం రెబ్బెన మండల గోలేటి గ్రామ పంచాయతీ పరిధిలో పోషణ పక్షం సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, తల్లులకు, గర్భిణులకు పాలు, కోడిగుడ్లను ప్రభుత్వం అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రసనం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుశీల, స్వర్ణలత, మంజుల, భాగ్యలక్ష్మి, రుక్కుబాయి, ఏఎన్ఎం ప్రమీల పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో చోరీ

లింగాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం రాత్రి జరిగిందని ఎస్సై గంగన్న తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం సాయంత్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తులు రెండు కంప్యూటర్లు, 12 బ్యాటరీలు, ఓ ప్రింట్ మిషన్ ఎత్తుకెళ్లారన్నారు. ఫింగర్ ప్రింట్స్ సేకరించామని ఎస్సై తెలిపారు.